క్లుప్తంగా

సచివాలయ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

కడప సెవెన్‌రోడ్స్ : ఖాజీపేట మండలం నాగసానిపల్లెలో గ్రామ సచివాలయ కార్యదర్శిగా పని చేస్తున్న సిద్దం పుల్లయ్య అవినీతి, అక్రమాలపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని గ్రేటర్ రాయలసీమ విద్యార్థి యువజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డీఎం ఓబులేశు యాదవ్ కోరారు. ఆయన సోమవారం కలెక్టర్ శివశంకర్‌ను కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. పుల్లయ్యను అదే మండలంలోని అప్పనపల్లెకు డిప్యుటేషన్‌పై వేశారని, ఏప్రిల్ 4వ తేదీన డిప్యుటేషన్ రద్దయిన తర్వాత రూ.11 లక్షలకు పైగా ప్రభుత్వ నిధులను ఇతరులకు బదిలీ చేశారని ఆరోపించారు.

దుస్తుల పంపిణీ



దుస్తులు అందుకున్న చిన్నారులతో దాతలు

కడప కల్చరల్ : కడప నగరానికి చెందిన బాసట స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహిస్తున్న చిల్డ్రన్స్ హోం విద్యార్థులకు దాతలు నూతన వస్త్రాలను అందజేశారు. హోం విద్యార్థులకు సోమవారం నగరానికి చెందిన డాక్టర్ కృష్ణశంకర్ సతీమణితో కలిసి నూతన దుస్తులను అందజేశారు. అంతేకాకుండా హోంకు రూ.7 వేల నగదును కూడా అందజేశారు. బాగా చదువుకోవాలని చిన్నారులకు సూచించారు. సంస్థ నిర్వాహకులు మేరువ బాలాజీరావు దాతలకు ధన్యవాదాలు తెలిపారు.

చెవిటి మిషన్, స్టిక్‌ల పంపిణీ



వృద్ధులకు చెవిటి మిషన్, ఊత కర్రలు అందజేస్తున్న షబ్బీర్

కడప ఎడ్యుకేషన్ : కడప జెడ్పీ ఆఫీసు దగ్గర ఉన్న ప్రేమాలయ నిరాశ్రయుల వసతి గృహంలోని వృద్ధులకు మౌలానా ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ షబ్బీర్ సోమవారం వినికిడి చెవిటి మిషన్, స్టిక్‌లు పంపిణీ చేశారు. ఇస్లామిక్ నూతన సంవత్సరం ప్రారంభమైన శుభ సందర్భంగా తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఆయన ఈ కార్యక్రమం నిర్వహించారు. ప్రేమాలయ నిరాశ్రయుల వసతి గృహ మేనేజర్ శ్రీనివాసులరెడ్డి, కేర్ టేకర్ ఎస్ఎం రియాజ్, జమయ్య తదితరులు పాల్గొన్నారు.

రిమ్స్‌లో అన్నదానం



రిమ్స్‌లో అన్నదానం చేస్తున్న వైఎస్ఆర్‌సీపీ నాయకులు

కడప అర్బన్ : దివంగత సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి సందర్భంగా కడప నగర డిప్యూటీ మేయర్ బండి నిత్యానందరెడ్డి, వైఎస్ఆర్‌సీపీ సీనియర్ నాయకులు సుభాన్‌బాషా సోమవారం కడప నగర శివార్లలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (రిమ్స్)లో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

10న మండల సమావేశం

సింహాద్రిపురం: సింహాద్రిపురం మండలానికి సంబంధించి ఈ నెల 10న మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ సాల్మన్‌రాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమావేశంలో మండలంలో నెలకొన్న సమస్యలపై చర్చిస్తామన్నారు. మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, అన్ని శాఖల అధికారులు తప్పక హాజరుకావాలన్నారు. సమావేశానికి హాజరు కాకపోతే చర్యలు తీసుకుంటామన్నారు.

క్రీడల్లో ఆసక్తి పెంచుకోవాలి

వేంపల్లి/ పులివెందుల రూరల్: విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని కడప పిచ్చిరెడ్డి ఎడ్యుకేషనల్, వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు సాజిద్ హుస్సేన్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పుట్ బాల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ నజీర్ అహ్మద్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. పులివెందుల మండల పరిధిలోని అచ్చవెల్లి గ్రామంలో హైస్కూల్ విద్యార్థులకు పిచ్చిరెడ్డి ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ ద్వారా పుట్‌బాల్స్‌ను పంపిణీ చేశారు.

సమస్యలు పరిష్కరిస్తాం

సింహాద్రిపురం: ప్రభుత్వం సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం) కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందులో భాగంగా 8 అర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ భీమేశ్వరరావు తెలిపారు. నాలుగు అర్జీలు ల్యాండ్ డిస్ట్రిబ్యూషన్, రెండు అర్జీలు సర్వే సంబంధించినవి, రెండు అర్జీలు పట్టాదారు పాసుపుస్తకాల మ్యుటేషన్‌కు వచ్చాయని తెలిపారు. సమస్యలు పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సాల్మన్ రాజ్, ఆర్ఐ షేక్షా, పీఆర్ ఏఈ ఉదయ్‌కుమార్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర

- వైఎస్సార్ సేవలను కొనియాడిన వైఎస్సార్‌సీపీ నాయకులు
- ఘనంగా వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి



వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న ఆ పార్టీ నాయకులు

కడప కార్పొరేషన్ : తెలుగు రాష్ట్రాల ప్రజల హృదయాల్లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చెరగని ముద్ర వేశారని వైఎస్సార్‌సీపీ నాయకులు కొనియాడారు. వైఎస్సార్ 75వ జయంతి వేడుకలను కడప నగరంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. హెడ్ పోస్టాఫీసు వద్దనున్న వైఎస్సార్ విగ్రహానికి సోషల్ వెల్ఫేర్ బోర్డు మాజీ చైర్మన్ పులి సునీల్ కుమార్, వేర్ హౌస్ మాజీ చైర్మన్ కరిముల్లా, టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు ఎస్.యానాదయ్య, 47వ డివిజన్ కార్పొరేటర్ పాకా సురేష్ కుమార్ తదితరులు గజమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఆ తర్వాత డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బీహెచ్ ఇలియాస్, బంగారు నాగయ్య, సీహెచ్ వినోద్, త్యాగరాజు, మల్లికార్జున, బండి ప్రసాద్, శ్రీరంజన్‌రెడ్డి, రామలక్ష్మణ్‌రెడ్డి, షఫీ, రత్నకుమారి, టీపీ వెంకట సుబ్బమ్మ, నారాయణమ్మ, ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో ..

స్థానిక స్మిత్‌రోడ్డులోని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలోని వైఎస్సార్ విగ్రహానికి డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, టీటీడీ బోర్డు మాజీ సభ్యులు యానాదయ్య తదితరులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి ఒకరినొకరు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు జాషువా, పి. సంపత్, మునిశేఖర్‌రెడ్డి, గోపాలక్రిష్ణ, మధుసూదన్‌రావు, బండి మరియలు, మల్లీశ్వరి, చైతల్య పాల్గొన్నారు.

ఆదరణ వసతి గృహంలో అన్నదానం

యువజన విభాగం నగర అధ్యక్షుడు దేవిరెడ్డి ఆదిత్య ఆధ్వర్యంలో పాతరిమ్స్‌లోని ఆదరణ నిరాశ్రయుల వసతి గృహంలో వృద్ధులు, నిరాశ్రయులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకుడు సీహెచ్ విజయ్‌బాబు, యువజన నాయకులు శివశంకర్, వెంకటేష్, వంశీ, మణిదీప్, సాయి పాల్గొన్నారు.

■ బైపాస్‌లో తిరుపతి రోడ్డులోని వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షుడు సీహెచ్ వినోద్ కుమార్, ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులు అర్పించారు. 3వ డివిజన్ ఇన్‌చార్జి సుదర్శన్‌రెడ్డి, వీరారెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

■ స్థానిక 30వ డివిజన్‌లో కార్పొరేటర్ షఫీ ఆధ్వర్యంలో నాగరాజుపేట సన్‌రైజ్ హాస్పిటల్ వద్దనున్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మౌలా, బన్నాఖాన్, నాగరాజు, మహబూబ్‌బాషా, జావీద్, ఖాజా, రఫీ పాల్గొన్నారు.

■ స్థానిక 20వ డివిజన్‌లో కార్పొరేటర్ వై. మాధవి, డివిజన్ ఇన్‌చార్జి శ్రీరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్ పార్కులోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కె.బాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు లక్ష్మయ్య, ఎం.సుబ్బరాయుడు, శ్యాంసన్, మునిశేఖర్‌రెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

■ స్థానిక 23వ డివిజన్‌లోని నాగరాజుపేటలో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి ఆ డివిజన్ ఇన్‌చార్జి ఐస్‌క్రీం రవి ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువకులు పాల్గొన్నారు.

పేదల ఆశాజ్యోతి వైఎస్సార్

పేద, బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అని టీటీడీ బోర్డు మాజీ సభ్యులు మాసీమ బాబు అన్నారు. ఆలంఖాన్‌పల్లె ఇర్కాన్ సర్కిల్‌లోని వైఎస్సార్ విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించి, పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల కోసం, నిరుపేదల కోసం వైఎస్ అహర్నిశలు శ్రమించారన్నారు. ఉచిత విద్యుత్, ఇందిరమ్మ గృహాల ద్వారా పేదలకు మేలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో 50వ డివిజన్ ఇన్‌చార్జి కె. రాజశేఖర్‌రెడ్డి, పార్టీ నాయకులు శివారెడ్డి పాల్గొన్నారు.

■ స్థానిక 40వ డివిజన్ సచివాలయంలోని వైఎస్సార్ విగ్రహానికి టీటీడీ బోర్డు మాజీ సభ్యులు మాసీమ బాబు ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు జయపాల్, మధుసూదన్‌రావు, ప్రదీప్, క్రిష్ణ, దేవరాజ్, బాలయ్య, నాగరాజు, రాజా, సుబ్బారెడ్డి, చైతన్య, ఇంతియాజ్ పాల్గొన్నారు.

■ స్థానిక జిల్లా పరిషత్‌లోని ప్రేమాలయం నిరాశ్రయుల వసతి గృహంలో వైఎస్సార్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు ఎం.జాషువా, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరాములు, నరసింహులు, శ్యాంసన్, ఆర్ఎంపీ యూనియన్ నాయకులు సెల్వం ఆచారి ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వృద్ధులకు, నిరాశ్రయులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ వీరాభిమాని చెన్నయ్య, రాజు, వెంకటేష్ పాల్గొన్నారు.



రాజీవ్ పార్కులోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న కార్పొరేటర్ వై.మాధవి, శ్రీరంజన్‌రెడ్డి



బైపాస్‌లో తిరుపతి రోడ్డులో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ఇర్కాన్ సర్కిల్‌లోని వైఎస్సార్ విగ్రహానికి పూల మాల వేసి నినాదాలు చేస్తున్న మాసీమ బాబు



హెడ్ పోస్టాఫీసు ఎదుట అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ఆదరణ వృద్ధాశ్రమంలో అన్నదానం చేస్తున్న యువజన విభాగం నగర అధ్యక్షుడు దేవిరెడ్డి ఆదిత్య



ప్రేమాలయ వసతి గృహంలో అన్నదానం చేస్తున్న వైఎస్సార్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు జాషువా



నాగరాజుపేటలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న ఐస్‌క్రీం రవి

పేదల పాలిట ఆశాజ్యోతి



పారిశుధ్య కార్మికులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేస్తున్న సయ్యద్ గౌస్‌పీర్

కడప ఎడ్యుకేషన్ : దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పేదల పాలిట ఆశాజ్యోతి అని కాంగ్రెస్ పార్టీ కడప నియోజకవర్గ పార్లమెంటరీ ఇన్‌చార్జి సయ్యద్ గౌస్‌పీర్ తెలిపారు. డాక్టర్ వైఎస్సార్ 75వ జయంతిని పురస్కరించుకుని సోమవారం సయ్యద్ గౌస్ పీర్ పారిశుద్ధ్య కార్మికులు, పేదలకు సుమారు 200 మందికి పండ్లు, బ్రెడ్లు పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల వల్లనే మన కడప నగరం శుభ్రంగా, సుందరంగా ఉందని, కరోనా సమయంలో వారి సేవలు అమోఘమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పాకా సురేష్‌తోపాటు పలువురు నగర ప్రముఖులు, స్థానికులు పాల్గొన్నారు.

అభివృద్ధికి మానవీయతను జోడించిన మహనీయుడు

కడప వైఎస్ఆర్ సర్కిల్ : అభివృద్ధికి మానవీయతను జోడించిన మహనీయుడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు విష్ణుప్రీతం రెడ్డి పేర్కొన్నారు. నగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాస్టర్ రెవరెండ్ సామ్యూల్ బాబు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లెం విజయభాస్కర్, నల్ల కదిరిగాళ్ళ శాంతయ్య, సుజాతరెడ్డి, శ్యామలమ్మ, కదిరి ప్రసాద్ గౌడ్, మామిళ్ళ బాబు, మామిల్ల నరసింహులు, కోపూరు శ్రీనివాసులు, కోటపాటి లక్ష్మయ్య పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్ఆర్ జయంతి



వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నినాదాలు చేస్తున్న వైఎస్ఆర్ స్టూడెంట్ యూనియన్ నాయకులు

వైవీయూ : యోగివేమన విశ్వవిద్యాలయం వ్యవస్థాపకుడు, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి సందర్భంగా వైఎస్ఆర్ స్టూడెంట్ యూనియన్ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్ఆర్ స్టూడెంట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పసుపులేటి సాయిదత్త ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించి వైఎస్ఆర్ జోహార్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగానికి వైఎస్ఆర్ చేసిన సేవలను కొనియాడారు. విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసి ఎందరికో విద్య, ఉద్యోగ అవకాశాలు కల్పించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ ఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి వాస కార్తీక్, శివారెడ్డి, రుద్రసేనా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధికారికంగా నిర్వహించని అధికారులు..

విశ్వవిద్యాలయ వ్యవస్థాపకుడు, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను ఏటా ముందస్తుగానే సర్కులర్ జారీ చేసి ఘనంగా నిర్వహించేవారు. అయితే వీసీ, రిజిస్ట్రార్‌లు రాజీనామా చేయడం, ఇన్‌చార్జి రిజిస్ట్రార్ సైతం సెలవుపై వెళుతూ.. పీజీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌కు బాధ్యతలు అప్పజెప్పారు. దీంతో అధికారులు వైఎస్ఆర్ జయంతిని అధికారికంగా నిర్వహించకపోవడం గమనార్హం. వైఎస్ఆర్‌ను అభిమానించే కొందరు బోధనేతర సిబ్బంది విచ్చేసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం విశేషం

చింతకొమ్మదిన్నె : వైఎస్ఆర్ జయంతి వేడుకలను సోమవారం మండల కన్వీనర్ గూడ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి కార్యకర్తలకు, అభిమానులకు పంచిపెట్టారు. అనంతరం బృంద వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ కళా యాదవ్, ఉప మండల అధ్యక్షుడు, మాజీ కన్వీనర్ గుత్తిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కార్పొరేటర్లు చంద్రహాస్ రెడ్డి, నాగిరెడ్డి ప్రసాద్ రెడ్డి, సర్పంచులు వర్దిరెడ్డి సురేంద్రారెడ్డి, నాగమణి, నాయకులు బుసిరెడ్డి నీలకంఠ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెన్నూరు : వైఎస్ఆర్ జయంతి వేడుకలు మండల వ్యాప్తంగా వైఎస్సార్ సీపీ నాయకులు , కార్యకర్తలు, అభిమానులు సోమవారం ఘనంగా నిర్వహించారు. చెన్నూరు పాత బస్టాండ్ వద్దగల వైఎస్సార్ సీపీ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మళ్ల సాయి కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు గుమ్మళ్ల శివారెడ్డి(లారీ శివ), గుమ్మళ్ల మధుసూదన్ రెడ్డి, మైనార్టీ నాయకులు వారిష్, నిత్య పూజ, టీఎస్ మహేశ్వర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

■ కడప – కర్నూల్ జాతీయ రహదారి చెన్నూరు కొత్త రోడ్డులో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు, కడప మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెడబల్లి గణేష్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ యువ నాయకులు పెడబల్లె ప్రదీప్ కుమార్‌రెడ్డి, మాజీ నీటి సంఘం డైరెక్టర్ లక్ష్మిరెడ్డి, టిఎన్ చంద్రారెడ్డి, రమేష్, ప్రసాద్, కిట్టు, వెంకటసుబ్బయ్యతో కలిసి కేక్ కట్ చేశారు.

■ చెన్నూరు ట్రంక్ రోడ్డులో పాత వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు మండల కన్వీనర్ జీఎన్ భాస్కర్ రెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, నాయకులు ఎర్రసాని మోహన్ రెడ్డి, సర్పంచ్ కళ్యాణ్, సిద్ధవటం హరి, మైనార్టీ నాయకులు మునీర్ అహ్మద్, అన్వర్ బాష, బాషా మియ, అస్రఫ్ బాష, బీసీ నాయకులు అల్లి శ్రీరామ్మూర్తి, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

పెండ్లిమర్రి: మండల కేంద్రంలోని పెండ్లిమర్రిలో సోమవారం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి వేడుకలు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చంద్రారెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ బాలయ్యల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా వైఎస్ఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి అనంతరం పూల మాలవేసి ఘనంగా నివాళి అర్పించి, కేక్ కట్ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల పక్షపాతి వైఎస్ఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల ఉపాధ్యక్షుడు రమణారెడ్డి పాల్గొన్నారు.

మహానేతకు ఘననివాళి



వీరపునాయునిపల్లె: పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

కమలాపురం : ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న మహనేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి తెలిపారు. సోమవారం మహనేత వైఎస్సార్ 75వ జయంతిని పురస్కరించుకుని వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అంతకు ముందు వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పీవీ క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక అనాధ బాలుర ఛాత్రాలయంలో వైఎస్సార్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచి పెట్టారు. అలాగే ఛాత్రాలయ విద్యార్థులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఉత్తమారెడ్డి, రాజుపాళెం సుబ్బారెడ్డి, గంగాధర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఇస్మాయిల్, మోహన్ రెడ్డి, కొండారెడ్డి, లక్ష్మీ నారాయణ రెడ్డి, చెన్నకేశవరెడ్డి, రాజారెడ్డి, జావీద్, మోనార్క్, గండి భాస్కర్, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

■ మండలంలోని సంబటూరు గ్రామంలోని పార్కులో ఏర్పాటు చేసిన మహానేత వైఎస్సార్ విగ్రహానికి హార్టికల్చర్ మాజీ సలహాదారుడు సంబటూరు ప్రసాద్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. గ్రామంలోని వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వీరపునాయునిపల్లె : మండల కేంద్రంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం మండల కన్వీనర్ రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కమలాపురం మాజీ ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి పాల్గొన్నారు. ముందుగా మూడు రోడ్ల కూడలిలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు, వైఎస్ఆర్ అభిమానులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు సత్వరం పరిష్కరించాలి

కడప కార్పొరేషన్ : ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ జీఎస్ఎస్ ప్రవీణ్‌చంద్ ఆదేశించారు. సోమవారం స్థానిక కేఎంసీ కార్యాయంలోని వీసీ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 52 అర్జీలు రాగా, అందులో ఇంజినీరింగ్ విభాగం అర్జీలు– 23, టౌన్‌ప్లానింగ్– 9, రెవెన్యూ విభాగం–5, హెల్త్ విభాగం–7, సచివాలయం విభాగం, ఉపాధి కార్యాలయం–1, యూపీఏ విభాగం–3, హౌసింగ్–3 అర్జీలు వచ్చాయి. వచ్చిన అర్జీలపై శాఖాధిపతులు స్వయంగా వెళ్లి వాటి పరిస్థితి తెలుసుకొని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు, ఎస్ఈ రత్నాల రాజు, డీఈఈలు, ఏఈఈలు పాల్గొన్నారు.



ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న కమిషనర్ ప్రవీణ్‌చంద్

మార్నింగ్ విజిట్‌లో భాగంగా కమిషనర్ పుట్లంపల్లి ఎంసీసీ, ఎంఆర్ఎఫ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, సీఅండ్‌డీ వేస్ట్ ప్లాంట్, అక్కాయపల్లె జీటీఎస్, వినాయకనగర్ జీటీఎస్‌లను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు.

బంజారాల సమస్యలు పరిష్కరించాలి

కడప కార్పొరేషన్ : వైఎస్ఆర్ జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన లోతేటి శివశంకర్‌కు ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో ఆయన్ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి జిల్లాకు స్వాగతం పలికారు. బంజారాలపై పూర్తిగా అవగాహన కలిగి, బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ గురించి అడిగిన ఏకైక కలెక్టర్ కడపకు వచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఏబీఎస్ఎస్ రాష్ట్ర కోశాధికారి డా.ఐ. శివానాయక్ మాట్లాడుతూ జిల్లాలో గిరిజన ప్రభుత్వ బాలుర వసతి గృహాల్లోని సమస్యలను పరిష్కరించాలని కోరారు. అలాగే మైదాన ప్రాంతంలో నివసిస్తున్న గిరిజనులను న్యాయం జరగాలని కోరారు. జూనియర్, డిగ్రీ, పీజీ కాలేజీల్లో ఉపాధ్యాయ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు అర్జున్ నాయక్, వెంకట స్వామి నాయక్, బీడీ నాయక్, శ్రీను నాయక్, గోపే నాయక్, రమేష్ నాయక్, మల్లె నాయక్, బాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్ శివశంకర్‌ను కలిసిన బంజారా సంఘ నాయకులు

సీతాపురంపై మంటపంపల్లె విజయం

నందలూరు: మండలంలోని నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామ పంచాయతీ, అరవపల్లిలోని నందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నందలూరు ప్రీమియర్ లీగ్ 9వ సీజన్‌లో భాగంగా నిర్వహిస్తున్న హార్డ్ టెన్నీస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌లో సోమవారం ఉదయం జరిగిన మ్యాచ్‌లో సీతాపురం జట్టుపై మంటపంపల్లి విజయం సాధించింది. అలాగే ఉదయం 11 గంటలకు జరిగిన మ్యాచ్‌లో అంబేద్కర్ లెవన్స్‌పై లక్ష్మీనారాయణ జట్టు గెలుపొందింది. మధ్యాహ్నం జరిగిన గాంధీనగర్, ఈద్గా బాయ్స్ జట్ల మధ్య పోరు టైగా ముగిసింది. దీంతో ఆర్గనైజర్లు సూపర్ ఓవర్ వేయించగా ఈద్గా బాయ్స్ జట్టు విజయం సాధించింది. ఈ టోర్నమెంట్‌లో ఆర్గనైజర్స్ పల్లెగ్రీష్మంత్ రెడ్డి, ముమ్మడి శెట్టి సుధాకర్, మున్నా, శివకోటి, రంజిత్, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

ప్రవక్త మార్గం అనుసరణీయం



మాట్లాడుతున్న తెలుగు ప్రసంగీకులు అఫ్రోజ్



హాజరైన తల్లిదండ్రులు

కమలాపురం: దైవ దూత మహమ్మద్ ప్రవక్త మార్గం ప్రతి ఒక్కరికీ అనుసరణీయం అని ముఫ్తి అహ్మదుల్లా నిసార్ సాబ్, తెలుగు ప్రసంగీకులు జనాబ్ అఫ్రోజ్ తెలిపారు. సోమవారం స్థానిక కుమ్మర వీధిలోని మద్రసా–ఏ– షహమీరియా తాలిముల్ ఖురాన్ తృతీయ వార్షికోత్సవ వేడుకలకు వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజం యువతపై ఆధారపడి ఉందన్నారు. గౌరవప్రదమైన సమాజం నిర్మించాలంటే యువతకే సాధ్యమన్నారు. అయితే తల్లిదండ్రుల బాధ్యత వీటిపై ప్రత్యేకించి ఉండాలన్నారు. తమ పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరిచి ప్రవక్త సూచించిన మంచి మార్గంలో యువత పయనించేలా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపైనే ఉందన్నారు. ప్రతి ఒక్కరు ఉన్నత జీవితం పొందేలా చిన్నారులకు చిన్నతనం నుంచే తర్ఫీదు ఇవ్వాలన్నారు. ప్రతి ఒక్కరు ప్రవక్త సూచించిన మార్గంలో నడవాలన్నారు. అంతకు ముందు మద్రసా విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో షహమీరియా సంస్థ ప్రతినిధులు, ప్రభుత్వ ఖాజీ సయ్యద్ జాహిద్ హుసేన్, హుసన్ బాషా, హాఫిజ్ గయాసుద్దీన్, షాహుల్ హమీద్, నూర్, స్థానిక మస్జిద్‌ల ఇమాంలు, మద్రసా విద్యార్థులు పాల్గొన్నారు.